News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in :
www.cknewstv.in

# CK చంద్రకాంత్ NEWS
తెలుగు దినపత్రిక

Website
cknewstv.in

సంపుటి : 05 | సంచిక :7 | ఖమ్మం | శనివారం ఫిబ్రవరి 21, 2026 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad




## ఏఐ సమ్మిట్‌లో హైడ్రామా

- చొక్కాలు విప్పి కాంగ్రెస్ కార్యకర్తల వీరంగం!
- ట్రేడ్ డీల్‌కు వ్యతిరేకంగా నినాదాలు
- అంతర్జాతీయ వేదికపై అప్రతిష్ఠ.. ఇది 'నేషనల్ షేమ్' అంటూ బీజేపీ ఫైర్

2



# హైదరాబాద్‌లో AI వార్ రూమ్

## కేంద్రం పర్మిషన్ ఇస్తే ఏర్పాటు చేస్తాం

### ఒకే వేదికపై నుంచి అన్నీ సమీక్షించేలా ఏర్పాట్లు

- నిపుణులు, పారిశ్రామిక వేత్తలతో సమస్వయం
- ఏఐ టెక్నాలజీ యజమానిగా భారత్ ఎదగాలి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ మంత్రిత్వశాఖ ఏర్పాటు చేయాలి
- గ్రీన్ ఎనర్జీ డేటా సెంటర్లు, చిప్ ల తయారీపై దృష్టి సారిద్దాం
- కోర్ ఏఐ భాషలు, ప్లాట్ఫాంలలో మనమే ముందుండాలి
- ఇండియా-ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్ లో సీఎం రేవంత్ రెడ్డి

మన దేశంలో కృత్రిమ మేధ (ఏఐ) అభివృద్ధి కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి ప్రత్యేక వార్ రూమ్‌ను ఏర్పాటు చేయాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఏఐ పరిణామాలను పర్యవేక్షించడానికి, ఇతర అవసరాల కోసం వార్ రూమ్ అవసరమని, ఇలాంటి వార్ రూమ్ కోసం హైదరాబాద్ ఎంతో అనువైన ప్రదేశమని ఆయన అన్నారు. ఢిల్లీలో జరుగుతున్న ఏఐ సదస్సు-2026 సదస్సులో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, మనిషి కంటే కృత్రిమ మేధ (ఏఐ) ఎక్కువ తెలివితేటలు కలిగి ఉందని అన్నారు. ఏఐలో భారత్ గ్లోబల్ లీడర్‌గా ఎదగాలని ఆకాంక్షించారు. హైదరాబాద్‌లో ఏఐ వర్సిటీని ఇప్పటికే అన్ని వసతులతో ఏర్పాటు చేశామని వెల్లడించారు. హైదరాబాద్ వంటి నగరంలో ప్రతి ఆరు నెలలకోసారి ఏఐకి సంబంధించిన సదస్సులు జరగాలని అన్నారు. జీఎస్టీ కౌన్సిల్ తరహా 'ఏఐ' కౌన్సిల్‌ను ఏర్పాటు చేయాలని పిలుపునిచ్చారు. ఏఐ దుర్వినియోగం కాకుండా ప్రత్యేక చర్యలు చేపట్టాలని కోరారు. హైదరాబాద్‌కు వచ్చి పెట్టుబడులు పెట్టాలని ముఖ్యమంత్రి టెక్ సంస్థలను కోరారు. ఏఐ రంగంలో

2



2

## సిగరేట్ కాల్చొద్దు అని అన్నందుకు..

పెట్రోల్ బంకులో నిప్పు పెట్టిన ఉన్మాది!
బైక్ ట్యాంకులోకి వెలిగించిన లైటర్ విసిరిన వైనం..
ఎగసిపడిన మంటలు..
అప్రమత్తమైన సిబ్బంది..




## ఎప్‌స్టీన్ సెక్స్ రాకెట్‌పై బ్రిటన్‌లో తీవ్ర దుమారం

మాజీ యువరాజు ఆండ్రూ సమక్షంలోనే బాలికకు కరెంట్ షాక్

2

## ఏలియన్స్ గుట్టు బయట పెడతాం



- వాటికి సంబంధించిన ఫైళ్లను వెల్లడిస్తాం
- అమెరికా అధ్యక్షుడు ట్రంప్ వెల్లడి

2




## ట్రంప్ సుంకాలు చెల్లవు

- అధ్యక్షుడికి అమెరికా సుప్రీంకోర్టులో గట్టి ఎదురుదెబ్బ
- ప్రపంచ దేశాలపై విధించిన భారీ టారిఫ్‌ల రద్దు
- 6:3 మెజారిటీతో అమెరికా సర్వోన్నత న్యాయస్థానం తీర్పు
- కోర్టు తీర్పుపై మండిపడిన డొనాల్డ్ ట్రంప్
- మరింత రెచ్చిపోతూ అదనంగా 10 శాతం సుంకం విధిస్తున్నట్లు ప్రకటన
- ధర్మాసనం విదేశీ ప్రభావానికి గురైందని ఆక్షేపణ
- భారత్‌తో ఒప్పందానికి ముప్పేమీ లేదన్న ట్రంప్

2

వాషింగ్టన్: దాదాపు ప్రపంచంలోని అన్ని దేశాలపై ఎడాపెడా భారీ సుంకాలు విధించిన అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌నకు సర్వోన్నత న్యాయస్థానం లో శుక్రవారం గట్టి ఎదురుదెబ్బ తగిలింది. అమెరికా చట్టసభల(కాంగ్రెస్) అనుమతిలేకుండా విధించిన ఆ సుంకాలను రద్దుచేస్తూ తొమ్మిది మంది న్యాయమూర్తులతో కూడిన సుప్రీంకోర్టు ధర్మాసనం 6:3 మెజారిటీతో తీర్పు వెలువరించింది. అధ్యక్షుడి అత్యవసర అధికారాల చట్టాన్ని వినియోగిస్తూ ప్రతీకార సుంకాలు విధించడాన్ని కూడా ధర్మాసనం తప్పుపట్టింది. రాజ్యాంగం ప్రకారం చట్టసభలకు మాత్రమే పన్నులు, సుంకాల విధింపు అధికారం ఉంటుందని స్పష్టంచేసింది. 'పన్నులు, సుంకాలు విధించే అధికారాన్ని రాజ్యాంగ నిర్మాతలు కార్యనిర్వాహక శాఖకు ఇవ్వలేదు'

## మేమే ప్రతిపక్షం

అన్ని పార్టీలను జనం వ్యతిరేకిస్తున్నరు

- బడ్జెట్ లో బీసీలకు 20 వేల కోట్లు ఇవ్వాలె
- ట్యాంక్ బండ్ పై జయశంకర్ సార్ విగ్రహం పెట్టాలె
- పూలే విగ్రహం అసెంబ్లీలోనూ ఏర్పాటు చేయాలి
- మాజీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత



రాష్ట్రంలో ప్రతిపక్ష పాత్రను తామే పోషిస్తున్నామని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. ట్యాంక్ బండ్ పై ఐమాక్స్ ఎదురుగా ఉన్న లేక్ వ్యూపార్క్ మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహ ఏర్పాటు పనులను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రతిపక్షాలుగా బీజేపీ, బీఆర్ఎస్ విఫలమయ్యాయని, అందుకే ప్రజలకు ఇష్టం లేకున్నా మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ కు ఓటేశారని అన్నారు.రాష్ట్రంలో చాలా చోట్ల ప్రజలు ఏ పార్టీకి మెజార్టీ ఇవ్వలేదని చెప్పారు.

2

## తెలంగాణ నీటివాటాను కాపాడటంలో సీఎం విఫలం

గోదావరి, కృష్ణా నదుల నీటిపై తెలంగాణ వాటాను కాపాడటంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విఫలమవుతున్నారని మాజీ మంత్రి హరీశ్‌రావు విమర్శించారు. శుక్రవారం హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ఉనికిచర్ల శివారులోని దేవాదుల ఎత్తిపోతల పథకం దేవన్నపేట పంప్‌హౌస్‌ను మాజీ ఎమ్మెల్యేలు, భారాస నాయకులతో కలిసి ఆయన పరిశీలించారు. అనంతరం విలేకర్లతో మాట్లాడుతూ.. "గోదావరి నదిపై నల్లమల్లసాగర్ నిర్మిస్తామంటూ చంద్రబాబు నీళ్లు తీసుకుపోయే

2



## టన్ను పామాయిల్ రూ.25 వేలు చేస్తాం



టన్ను పామాయిల్ ధరను మూడేళ్లలో రూ.25 వేలు చేసే బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్పష్టంచేశారు. కామారెడ్డి జిల్లాలోని పాల్వంచలో శుక్రవారం నిర్వహించిన మెగా పామాయిల్ ప్లాంటేషన్ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. అనంతరం రైతులతో నిర్వహించిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ... "ఇతర పంటలు వేస్తే వరదలు, వడగండ్లు, తెగుళ్లకు తట్టుకోలేవు. దిగుబడి వచ్చినా ధర ఉండదు. పామాయిల్‌కు

2

# తెలంగాణ నీటివాటాను కాపాడటంలో సీఎం విఫలం

- మొదటి పేజి తరువాయి

ప్రయత్నం చేస్తే రేవంత్‌రెడ్డి ఏమీ మాట్లాడరు. మేడిగడ్డ వద్ద బ్యారేజీకి మరమ్మతులు చేయమంటే చేయరు. గోదావరిలో దేవాదుల వద్ద నీటిని పెంచరు.. మోటార్లు ఆన్ చేయరు" అని విమర్శించారు. "మేడిగడ్డ వద్ద మోటార్లు ఆన్ చేయకుండా గోదావరి జలాలను గురుదక్షిణగా ఆంధ్రాకు వదులుతున్నారా" అని ప్రశ్నించారు. అలాగే కృష్ణా నదిలో అత్యంత తక్కువ నీటి వినియోగం చేశారన్నారు. రాష్ట్రం ఏర్పడిన నాటి నుంచి కృష్ణా నది నీటిని ఇంత తక్కువ ఎప్పుడూ వాడుకోలేదన్నారు. తాత్కాలిక ఒప్పందం ప్రకారం 34 శాతం నీటిని వాడుకోవడంలో రేవంత్‌రెడ్డి ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. హరీశ్‌రావు వెంట మాజీ ఎమ్మెల్యేలు ఆరూరి రమేష్, దాస్యం వినయ్‌భాస్కర్, పెద్ది సుదర్శన్‌రెడ్డి, చల్లా ధర్మారెడ్డి, గండ్ర వెంకటరమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఖమ్మం జిల్లాకు చెందిన విశ్రాంత ఏఆర్ ఎస్సై మైసయ్య మృతి ముమ్మాటికీ ప్రభుత్వ హత్యే అని భారాస శాసనసభాపక్ష ఉపనేత హరీశ్‌రావు విమర్శించారు. 'ఎక్స్' వేదికగా శుక్రవారం ఆయన స్పందించారు. "విశ్రాంత ఎస్సై మైసయ్యకు రిటైర్మెంట్ బకాయిలు అందక, ఆసుపత్రి ఖర్చులకు డబ్బుల్లేక ప్రాణాలు కోల్పోవడం తీవ్ర దిగ్భ్రాంతి కలిగించింది. భార్యాభర్తలిద్దరూ అనారోగ్యం పాలైతే ఆసుపత్రిలో కనీసం బిల్లులు కట్టుకోలేని దయనీయ స్థితికి రేవంత్‌రెడ్డి ప్రభుత్వం నెట్టింది. చివరకు బిల్లు కట్టలేక తోటి విశ్రాంత పోలీసు అధికారులు చందాలు వేసి మృతదేహాన్ని ఇంటికి పంపాల్సిన పరిస్థితి రావడం ఈ ప్రభుత్వ అసమర్థతకు, అమానవీయ కోణానికి అద్దం పడుతోంది. జీవితకాలం ప్రజల రక్షణ కోసం అహర్నిశలు శ్రమించిన ఒక పోలీస్ అధికారి దుస్థితికి కాంగ్రెస్ ప్రభుత్వమే బాధ్యత వహించాలి. తక్షణమే మరణించిన ఎస్సై మైసయ్య కుటుంబానికి రావాల్సిన బకాయిలతోపాటు, ప్రత్యేక ఎక్స్‌గ్రేషియా చెల్లించాలి. ఆయన భార్యకు ప్రభుత్వ ఖర్చులతో మెరుగైన వైద్యం అందించాలి. రిటైర్డ్ ఉద్యోగుల బకాయిలను వెంటనే విడుదల చేయాలి. పోలీసులకు నిలిపివేసిన సరెండర్ లీవ్స్, ఆరోగ్య భద్రత, మెయింటెనెన్స్ నిధులను తక్షణమే పునరుద్ధరించాలి" అని హరీశ్‌రావు డిమాండ్ చేశారు.

# ఏలియన్స్ గుట్టు బయటపెడతాం

వాషింగ్టన్, ఫిబ్రవరి 20: అమెరికాలో ఏలియన్స్, యూఎఫ్‌లకు సంబంధించిన ప్రభుత్వ ఫైళ్లను విడుదల చేసే ప్రక్రియను ప్రారంభించాలని ఆ దేశ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆదేశించారు. గ్రహాంతరవాసులు, గుర్తుతెలియని ఎగిరే వస్తువులకు సంబంధించిన రహస్య ఫైళ్లను గుర్తించి.. వాటిని బహిర్గతం చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ట్రంప్ తీసుకున్న ఈ సంచలన నిర్ణయంతో గ్రహాంతర వాసుల ఉనికిపై దశాబ్ద కాలంగా సాగుతున్న అమెరికన్ల ఉత్కంఠకు తెరపడనుంది. ప్రజల్లో ఈ రహస్యాల పట్ల ఉన్న ఆసక్తిని తీర్చాలని భావించే ఈ నిర్ణయం తీసుకున్నట్టు తన ట్రూత్ సోషల్ వేదికగా ట్రంప్ పేర్కొన్నారు. యూఎస్ మాజీ ప్రెసిడెంట్ బరాక్ ఒబామా.. గ్రహాంతరవాసులు ఉన్నారని ఇటీవల ఓ పాడ్కాస్ట్‌లో వ్యాఖ్యానించడంతో ఈ వివాదం రాజుకుంది. దీనిపై ఒబామా నాడు మాట్లాడుతూ.. గ్రహాంతర వాసులు ఉన్నది నిజమే కావచ్చు. కానీ నేనెప్పుడూ వారిని చూడలేదు' అని అన్నారు. అమెరికాలోని ఏరియా 51లో వారిని దాచిపెట్టారనే ప్రచారంలో ఎలాంటి వాస్తవమూ లేదని ఆయన వ్యాఖ్యానించారు. తన పదవీ కాలంలో ఏలియన్స్ భూమిపై సంచరించినట్టు ఎలాంటి ఆధారాలూ లభించలేదని స్పష్టం చేశారు. అయితే.. ఈ సమాచారాన్ని ఒబామా బహిర్గతం చేయడాన్ని తప్పుబట్టారు ట్రంప్. క్లాసిఫైడ్ సమాచారాన్ని బయటపెట్టి ఒబామా పెద్ద తప్పుచేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వైరల్ అయిన ఒబామా 'ఏరియా 51' వ్యాఖ్యలను ట్రంప్ ఉ దహరిస్తూ.. 'ఏలియన్స్ ఎవరున్నారో నిజంగా నాకు తెలియదు. కానీ ప్రభుత్వం వద్దనున్న సమాచారాన్నిమాత్రం బయట పెడతాను' అని ట్రంప్ పేర్కొన్నారు. అయితే.. గ్రహాంతర సాంకేతికతకు సంబంధించి తమ వద్ద ఎలాంటి ఆధారాలూ లభించలేదని 2024 మార్చిలో పెంటగాన్ ఓ నివేదికలో పేర్కొంది. రెండో ప్రపంచ యుద్ధం అనంతరం.. వాటికి సంబంధించిన సమాచారమేమీ లేదని.. ఆకాశంలో కనిపించిన వింత వస్తువులు సహజమైనవి కావచ్చని స్పష్టం చేసింది. కానీ దీనిపై ఇప్పుడు ట్రంప్ సెక్రటరీ ఆఫ్ వార్ సహా ఇతర ఏజెన్సీ సంస్థలను రంగంలోకి దింపి ఈ రహస్య ప్రక్రియను ఛేదించేందుకు యత్నించడం చర్చనీయాంశమైంది. అయితే.. ఈ రహస్య పత్రాలను ప్రజల ముందుకు తీసుకువస్తారా లేదా అనే విషయమై ఎలాంటి స్పష్టతనివ్వలేదు ట్రంప్. ఈ ఒల్లెలో అత్యంత సంక్లిష్టమైన, ఆసక్తికరమైన, ముఖ్యమైన విషయాలకు సంబంధించిన సమాచారం ఏది ఉన్నా బహిర్గతం చేయాలని అధికారులను ఆదేశించారు. ఏది ఏమైనా ట్రంప్ తాజా నిర్ణయంతో.. అంతరిక్షంలో ఉన్న ఇతర జీవుల ఉనికిపై అమెరికా ప్రభుత్వ అధికారిక వైఖరి ఏంటనే దానిపై స్పష్టత వచ్చే అవకాశం ఉంది. దీంతో ఎన్నో ఖగోళ విషయాలు బయటకు వస్తాయని, చాలా మందికి అంతుచిక్కని ప్రశ్నలకు సమాధానం లభించనుందని శాస్త్రవేత్తల్లో ఆసక్తి నెలకొంది.

# ట్రంప్ సుంకాలు చెల్లవు

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆర్థిక విధానాలకు సుప్రీంకోర్టులో భారీ ఎదురుదెబ్బ తగిలింది. భారత్‌తో సహా ప్రపంచవ్యాప్తంగా పలు వాణిజ్య భాగస్వామ్య దేశాలపై ట్రంప్ విధించిన విస్తృత టారిఫ్‌లను (దిగుమతి సుంకాలు) అమెరికా సర్వోన్నత న్యాయస్థానం శుక్రవారం కొట్టివేసింది. 1977 నాటి అత్యవసర చట్టాన్ని అడ్డం పెట్టుకుని ఏకపక్షంగా టారిఫ్‌లు విధించే అధికారం అధ్యక్షుడికి లేదని స్పష్టం చేసింది. ఈ మేరకు 6-3 మెజారిటీతో సంచలన తీర్పు వెలువరించింది. ట్రంప్ కార్యనిర్వాహక అధికారాలకు కన్జర్వేటివ్ మెజారిటీ ఉన్న కోర్టు కళ్లెం వేయడం అరుదైన ఘటనగా విశ్లేషకులు అభివర్ణిస్తున్నారు.

ఈ తీర్పుపై మెజారిటీ తరఫున అభిప్రాయాన్ని రాసిన ప్రధాన న్యాయమూర్తి జాన్ రాబర్ట్స్, అధ్యక్షుడి అధికారాల పరిధిపై కీలక వ్యాఖ్యలు చేశారు. "అపరిమితమైన మొత్తంలో, కాలపరిమితి లేకుండా, విస్తృత స్థాయిలో ఏకపక్షంగా టారిఫ్‌లు విధించే అసాధారణ అధికారాన్ని అధ్యక్షుడు కోరుతున్నారు. రాజ్యాంగబద్ధంగా చూసినప్పుడు, అటువంటి అధికారాన్ని వినియోగించుకోవాలంటే కాంగ్రెస్ (అమెరికా పార్లమెంట్) నుంచి స్పష్టమైన అనుమతి ఉండాలి. కానీ, ట్రంప్ ఆధారపడిన 1977 చట్టానికి ఆ స్థాయి అధికారం లేదు" అని రాబర్ట్స్ తన తీర్పులో పేర్కొన్నారు.అంతర్జాతీయ అత్యవసర ఆర్థిక అధికారాల చట్టం (ఐఈఈపీఏ) కింద అధ్యక్షుడికి అసాధారణ పరిస్థితుల్లో దిగుమతులను నియంత్రించే అధికారం మాత్రమే ఉందని, టారిఫ్‌లు విధించే అధికారం లేదని కోర్టు తేల్చి చెప్పింది. "ఆర్థిక లేదా విదేశీ వ్యవహారాల్లో మాకు ప్రత్యేక నైపుణ్యం ఉందని చెప్పడం లేదు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 3 ప్రకారం మాకు కేటాయించిన పరిమిత పాత్రను మాత్రమే పోషిస్తున్నాం. ఆ పాత్రను నిర్వర్తిస్తూ, ఐఈఈపీఏ చట్టం అధ్యక్షుడికి టారిఫ్‌లు విధించే అధికారాన్ని ఇవ్వలేదని మేము స్పష్టం చేస్తున్నాం," అని జస్టిస్ రాబర్ట్స్ వివరించారు.ఫెంటానిల్, వాణిజ్య లోటు వంటి అంశాలను జాతీయ అత్యవసర పరిస్థితిగా ప్రకటించిన ట్రంప్, ఈ చట్టాన్ని అడ్డం పెట్టుకుని చైనా, మెక్సికో, కెనడా వంటి దేశాలపై భారీగా టారిఫ్‌లు విధించారు. ప్రపంచవ్యాప్తంగా డజన్ల కొద్దీ దేశాలపై ప్రతీకార టారిఫ్‌లు అమలు చేశారు. ఇందులో భాగంగానే భారత్‌పై 18 శాతం టారిఫ్ విధించారు. దాదాపు 50 ఏళ్ల చరిత్ర ఉన్న ఐఈఈపీఏ చట్టాన్ని టారిఫ్‌ల కోసం ఉపయోగించిన తొలి అధ్యక్షుడు ట్రంప్ కావడం గమనార్హం.

అయితే, ఉక్కు, అల్యూమినియం, రాగి వంటి ఉత్పత్తులపై విధించిన రంగాల వారీ టారిఫ్‌లకు ఈ తీర్పు వర్తించదు. వాటిని వేరే చట్టాల కింద విధించడంతో అవి యథావిధిగా కొనసాగుతాయి. సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో, ఇప్పటికే చెల్లించిన బిలియన్ల డాలర్ల టారిఫ్‌లను తిరిగి పొందేందుకు కంపెనీలు ప్రయత్నాలు ప్రారంభించే అవకాశం ఉంది. కాస్ట్‌కో, టయోటా గ్రూప్, రెవ్లాన్ వంటి వందలాది కంపెనీలు ఇప్పటికే ఈ విషయంపై న్యాయపోరాటం చేస్తున్నాయి. ఈ తీర్పు ట్రంప్ ప్రభుత్వానికి పెద్ద ఓటమి అయినప్పటికీ, టారిఫ్‌లు విధించే రాజ్యాంగబద్ధమైన అధికారం కాంగ్రెస్‌కు ఇప్పటికీ ఉంది.

# టన్ను పామాయిల్ రూ.25 వేలు చేస్తాం

- మొదటి పేజి తరువాయి

ఆ సమస్య రాదు. అంతర పంటలుగా కోకో, వక్క, వరి, కూరగాయలనూ వేసుకోవచ్చు. వాటికీ రైతుభరోసా ఇస్తాం. రూ.300 కోట్లతో సిద్దిపేటలో ఆయిల్‌పాం సంబంధిత ఫ్యాక్టరీని నిర్మించాం" అని తెలిపారు. కార్యక్రమంలో ప్రభుత్వ వ్యవసాయ సలహాదారు పోచారం శ్రీనివాస్‌రెడ్డి, ఉద్యానశాఖ సంచాలకురాలు యాస్మిన్ బాషా, కామారెడ్డి కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్, హెచ్‌యూఎల్ ప్రతినిధులు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

**వ్యవసాయంలో సాంకేతికతకు పెద్దపీట**

తెలంగాణ ప్రభుత్వం వ్యవసాయరంగంలో అధునాతన సాంకేతికతకు పెద్దపీట వేస్తోందని మంత్రి తుమ్మల తెలిపారు. హైదరాబాద్‌లో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ... 'దిల్లీలో నిర్వహిస్తున్న ఏఐ సమిట్‌లో తెలంగాణ వ్యవసాయ రంగంలో అమలు చేస్తున్న సాంకేతికత, డిజిటల్ మౌలిక వసతులు ప్రస్తావనకు రావడం గర్వకారణం. దేశంలో తొలిసారిగా ఫ్రాన్‌హోఫర్ హెచ్‌హెచ్‌ఐ, ఆచార్య జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం, అగ్రిహబ్ ఫౌండేషన్, తెలంగాణ ప్రభుత్వం కలిసి రైతు రిజిస్ట్రీలు, భూముల వివరాలు, పంటల సమాచారం, శాస్త్రీయ సలహాలను అందిస్తున్నాయి' అని వివరించారు.

# హైదరాబాద్లో AI వార్ రూమ్

- మొదటి పేజి తరువాయి

ఎన్నో అవకాశాలు ఉన్నాయని, వాటిని అందిపుచ్చుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు. ఏఐలో స్టార్టప్‌లను ప్రోత్సహించాలని అన్నారు. కృత్రిమ మేధను ఉపయోగించుకుంటే వ్యవసాయం సహా అన్ని రంగాలకు దోహదపడుతుందని పేర్కొన్నారు.ఏఐ మానవ జీవితాల్లో పెను మార్పులు తీసుకువస్తోందని ముఖ్యమంత్రి తెలిపారు. మనిషికి ఎన్నో పరిమితులు ఉండవచ్చని, అదే మనిషి సృష్టించిన ఏఐ ఫలితాలను మనం చూస్తూనే ఉన్నామని అన్నారు. గతంలో పారిశ్రామిక విప్లవం వచ్చిందని, ఇప్పుడు సాఫ్ట్‌వేర్ విప్లవం, ఏఐ శకం వచ్చిందని పేర్కొన్నారు. ప్రముఖ అంతర్జాతీయ కంపెనీలకు భారతీయులే సీఈవోలుగా ఉన్నారని గుర్తు చేశారు.

## మేమే ప్రతిపక్షం

- మొదటి పేజి తరువాయి

అన్ని పార్టీలను ప్రజలు వ్యతిరేకిస్తున్నారన్నారు. హంగ్ వచ్చిన చోట కాంగ్రెస్ అధికార దుర్వినియోగానికి పాల్ప డిందని ఆరోపించారు. ప్రభుత్వం బీసీ రిజ ర్వేషన్ల కోసం ఢిల్లీకి అఖిలపక్షాన్ని తీసుకెళ్లా లని డిమాండ్ చేశారు. బీసీ బిల్లుల ఆమోదం కోసం ప్రధాని మోడీపై సీఎం రేవంత్ రెడ్డి ఒత్తిడి పెంచాలన్నారు. బడ్జెట్ లో బీసీలకు 20 వేల కోట్లు పెట్టి

## బ్రిటన్లో ఎప్‌స్టీన్ సెక్స్ రాకెట్పై తీవ్ర దుమారం

లండన్, ఫిబ్రవరి 20: ఎప్రిస్టీన్ సెక్స్ రాకెట్ బ్రిటన్లో లో తీవ్ర దుమారం రేపుతోంది. ఈ వ్యవహారంలో ఆ దేశ రాజ కుటుంబానికి చెందిన మాజీ యువరాజు ఆండ్రూ మౌంట్బాటెన్- విండ్సర్ను పోలీసులు అరెస్టు చేసిన సంగతి తెలిసిందే. తాజాగా ఆయన గురించి మరిన్ని ఆరోపణలు బయటకు వచ్చాయి. బ్రిటన్ మీడియా కథనాల ప్రకారం.. ఆరు నుంచి ఎనిమిది సంవత్సరాల వయసున్న ఓ బాలికకు సెక్స్ రాకెట్ నేరస్థుడు ఎవన్ ఎలక్ట్రిక్ షాక్ ఇచ్చి హింసించాడని, అప్పుడు ఆండ్రూ అక్కడే ఉన్నాడని ఆ కథనాలు పేర్కొన్నాయి. ఆ బాలికను టేబుల్పై బంధించి ఈ అరాచకానికి పాల్పడ్డారని ఓ గుర్తుతెలియని వ్యక్తి. సమాచారమిచ్చారు. ఈ ఆరోపణలు ఎఫ్బీఐ పత్రాల్లో ఉన్నాయి. ఈ ఘటన బ్రిటన్లోని ఫ్రాగ్మోర్ కాటేజ్లో జరిగిందని ఆ కథనాలు వెల్లడించాయి. అయితే ఆండ్రూ మాత్రం తనపై వచ్చిన ఈ ఆరోపణలను ఎప్పటికప్పుడు ఖండించారు. 1994 నుంచి 1996 మధ్యలో హ్యూమన్ ట్రాఫికింగ్, మైనర్ బాలికపై లైంగిక వేధింపుల ఆరోపణల గురించి అవగాహన ఉందని సర్రే పోలీసులు వెల్లడించారు. అయితే దానిపై తమకు ఎలాంటి ఫిర్యాదు రాలేదని చెప్పారు. తమ వద్ద ఉన్న సమాచారం ప్రకారం.. ఈ రెండు ఘటనలకు సంబంధం లేదని పేర్కొన్నారు. అయితే ప్రస్తుత ఆరోపణలకు సంబంధించి ఎవరివద్ద అయినా సమాచారం ఉంటే తమకు రిపోర్ట్ చేయాలని కోరారు. కాగా.. అమెరికాలో లైంగిక నేరాలకు పాల్పడిన జెఫ్రీ ఎప్స్టీన్తో సంబంధాలు పెట్టుకోవడమే కాకుండా.. అధికార దుర్వినియోగానికి పాల్పడిన ఆరోపణలపై ఆండ్రూను గురువారం పోలీసులు అదుపులోకి తీసుకున్న సంగతి తెలిసిందే. కొన్ని గంటలు విచారించిన అనంతరం ఆయన విడుదలయ్యారు. అయితే ప్రస్తుతానికి ఆయనపై ఎలాంటి అభియోగాలు మోపలేదు.

## ఏఐ సమ్మిట్లో హైడ్రామా

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 20: దేశ రాజధానిలోని భారత్ మండపం వేదికగా ప్రపంచ స్థాయి టెక్ దిగ్గజా లు, విదేశీ ప్రతినిధుల సమక్షంలో జరుగుతున్న 'ఇండియా ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్' లో శుక్రవారం తీవ్ర కలకలం రేగింది. సదస్సు చివరి రోజున పలువురు యువజన కాంగ్రెస్ కార్యకర్తలు హాలులోకి దూసుకువచ్చి చొక్కాలు విప్పి నిరసన తెలపడం సంచలనంగా మారింది. శుక్రవారం మధ్యాహ్నం 12:30 గంటల ప్రాంతంలో హాల్ నంబర్ 5 లోకి దాదాపు 10 మంది యువకులు గుంపుగా ప్రవే శించారు. ఒక్కసారిగా తమ చొక్కాలు విప్పేసి, గాలిలో ఊపుతూ కేంద్ర ప్రభుత్వానికి, ప్రధాని మో దీకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ముఖ్యంగా "పీఎం ఈజామిస్ట్" అని రాసి ఉన్న టీ-షర్టులను ప్రదర్శిస్తూ, భారత్-అమెరికా వాణిజ్య ఒప్పందం (ట్రేడ్డీల్) వల్ల దేశానికి నష్టం జరుగుతోందని ఆరోపించారు. వీరంతా ఆన్లైన్ ద్వారా ప్రతినిధులుగా రిజిస్టర్ చేసుకుని, లోపల ధరించిన నిరసన టీ-షర్టులపై స్వెటర్లు, జాకెట్లు వేసుకుని భద్రతా సిబ్బందిని బురిడీ కొట్టించినట్లు తెలుస్తోంది.

ఇది దేశానికే అవమానంఈ ఘటనపై బీజేపీ ఐటీ సెల్ చీఫ్ అమిత్ మాలవీయ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఇది కేవలం నిరసన కాదని, అంతర్జాతీయ వేదికపై దేశ ప్రతిష్టను దిగజార్చే "నేషనల్ షేమ్" అని అభివర్ణించారు. "ప్రపంచం మొత్తం భారత్ వైపు చూస్తుంటే, కాంగ్రెస్ ఇలాంటి చిల్లర రాజకీయాలతో దేశాన్ని అప్రతిష్టపాలు చేస్తోంది" అని ధ్వజమెత్తారు. బీజేపీ అధికార ప్రతినిధి షెహజాద్ పూనావాలా స్పందిస్తూ.. ఇది ఐఎన్సీ కాదు, ఏఎన్సీ (యాంటీ నేషనల్కాంగ్రెస్) అని విమర్శించారు. మరోవైపు యువజన కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు ఉదయ్ భాను చిబ్ తమ కార్యకర్తల చర్యను సమర్థించారు. నిరుద్యోగం, దేశ ప్రయోజనాలను పణంగా పెట్టే వాణిజ్య ఒప్పందాలపై గళం ఎత్తడం తమ హక్కు అని స్పష్టం చేశారు. అయితే, అత్యంత కట్టుదిట్టమైన భద్రత ఉండే భారత్ మండపంలోకి నిరసనకారులు ఎలా ప్రవేశించారనే దానిపై ఢిల్లీ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఇప్పటికే 10 మందిని అదుపులోకి తీసుకుని తిలక్ మార్గ్ పోలీస్ స్టేషన్కు తరలించారు. వీరికి సహకరించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు.

## సిగరేట్ కాల్చొద్దు అని అన్నందుకు..

రాయ్పూర్, ఫిబ్రవరి 20 : పెట్రోల్ బంకులో నిప్పు రాజేయడం ఎంత ప్రమాదకరమో తెలిసినా... కేవలం సిగరెట్ కాల్చొద్దని చెప్పినందుకు ఒక వ్యక్తి పెట్రోల్ బంకుకే నిప్పు పెట్టిన భయానక ఘటన ఛత్తీస్ గఢ్ రాజధాని రాయ్పూర్లో చోటుచేసుకుంది. మంటలు ఎగసిపడుతున్న సమయంలో సిబ్బంది అప్రమత్తతతో పెను ప్రమాదం తప్పింది. వివరాల్లోకి వెళితే.. రాయ్పూర్లోని ఉర్లా ప్రాంతంలో ఉన్న ఒక పెట్రోల్ బంకు వద్దకు ఫిబ్రవరి 18న రాత్రి ఇద్దరు వ్యక్తులు బైక్పై వచ్చారు. సిబ్బంది బైక్లో పెట్రోల్ నింపుతుండగా, వెనుక కూర్చున్న వ్యక్తి కిందకు దిగి నిబంధనలకు విరుద్ధంగా సిగరెట్ వెలిగించేందుకు ప్రయత్నించాడు. అది గమనించిన బంకు ఉద్యోగి.. ఇక్కడ సిగరెట్ కాల్చడం ప్రమాదకరమని, కాల్చవద్దని వారించాడు. సిబ్బంది
వారించడంతో తీవ్ర ఆగ్రహానికి లోనైన ఆ వ్యక్తి, తన చేతిలో ఉన్న లైటర్ను వెలిగించి ఏకంగా పెట్రోల్ నిండుతున్న బైక్ ట్యాంకులోకి విసిరాడు. క్షణాల్లోనే పెట్రోల్ ట్యాంకు నుండి భారీగా మంటలు ఎగసిపడ్డాయి. ఒక్కసారిగా మంటలు రావడంతో బైక్ నడుపుతున్న వ్యక్తి, బంకు సిబ్బంది భయంతో పరుగులు తీశారు. ప్రమాదాన్ని పసిగట్టిన మరో ఉద్యోగి వెంటనే ఇంధన సరఫరాను నిలిపివేసి, అగ్నిమాపక పరికరంతో మంటలను ఆర్పివేశాడు. దీంతో పెను ప్రమాదం తప్పి అందరూ ఊపిరి పీల్చుకున్నారు. పారిపోతున్న నిందితులను బంకు సిబ్బంది చాకచక్యంగా పట్టుకుని పోలీసులకు అప్పగించారు. నిందితులను ధర్మేంద్ర సింగ్, ఇమ్రాన్ ఖురైషిగా గుర్తించిన పోలీసులు వారిని అరెస్ట్ చేశారు. వారి బైక్, లైటర్ను స్వాధీనం చేసుకుని, హత్యాయత్నం, పేలుడు పదార్థాల చట్టం కింద పలు సెక్షన్లతో కేసు నమోదు చేశారు. ఈ దృశ్యాలన్నీ బంకులోని సీసీటీవీ కెమెరాలో రికార్డయ్యాయి. ప్రస్తుతం ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్గా మారింది.

## కృష్ణమ్మ ఒడ్డున గోదావరి నేతలకు లోకేశ్ విందు...

రాజకీయాల్లో కుటుంబ విలువలకు, సంప్రదాయానికి పెద్దపీట వేస్తూ ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ కొత్త ఒరవడి సృష్టిస్తున్నారు. కూటమిలోని ప్రజాప్రతినిధుల కోసం ఆయన ఏర్పాటు చేస్తున్న ఆత్మీయ విందు సమావేశాలు అందరినీ ఆకట్టుకుంటున్నాయి. ఇందులో భాగంగా శుక్రవారం నాడు... రాజమండ్రి, నర్సాపురం పార్లమెంటు నియోజకవర్గాల పరిధిలోని ప్రజాప్రతినిధులకు ఘనంగా ఆతిథ్యమిచ్చారు. ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీల కోసం ఉండవల్లిలోని తన నివాసంలో కుటుంబసమేతంగా విందు ఏర్పాటు చేశారు.కృష్ణా నది ఒడ్డున ఆహ్లాదకరమైన వాతావరణంలో జరిగిన ఈ కార్యక్రమం వనభోజనాలను తలపించింది. గోదావరి జిల్లాల నుంచి వచ్చిన అతిథులకు లోకేశ్ దంపతులు ఘన స్వాగతం పలికి, మర్చిపోలేని ఆతిథ్యం ఇచ్చారు. పెద్దల మధ్య సంభాషణలు, పిల్లల ఆటపాటలు, మహిళల పలకరింపులతో ఆ ప్రాంగణమంతా సందడిగా మారింది. టీడీపీ, జనసేన, బీజేపీకి చెందిన నేతలంతా తమ కుటుంబాలతో హాజరై.. కూటమి అంటే మూడు పార్టీలు కాదని, అదొకటేనని చాటిచెప్పారు.ఈ సందర్భంగా నేతలు మంత్రి లోకేశ్ పై తమ అభిమానాన్ని చాటుకున్నారు. రాజమండ్రి సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు తనకు ఎంతో ఇష్టమైన రత్నం పెన్ను లోకేశ్ కు బహుమతిగా ఇచ్చారు. నర్సాపురం ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్.. లోకేశ్, బ్రాహ్మణి దంపతుల చిత్రాన్ని వస్త్రంపై ఎంతో కళాత్మకంగా ఎంబ్రాయిడరీ చేసి కానుకగా అందించారు. విందు అనంతరం మహిళలందరికీ లోకేశ్ దంపతులు మంగళగిరి పట్టుచీరలను బహూకరించారు.

ఈ ఆత్మీయ విందుకు కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ, రాష్ట్ర మంత్రులు కందుల దుర్గేశ్, నిమ్మల రామానాయుడు, డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు, ఎమ్మెల్సీ సోము వీర్రాజు, ఎమ్మెల్యేలు గోరంట్ల బుచ్చయ్యచౌదరి, ఆదిరెడ్డి శ్రీనివాస్, పితాని సత్యనారాయణ, నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, ఆరిమిల్లి రాధాకృష్ణ, పులపర్తి రామాంజనేయులు, బొమ్మిడి నాయకర్, బత్తుల బలరామకృష్ణ, బొలిశెట్టి శ్రీనివాస్, మద్దిపాటి వెంకటరాజు, ముప్పిడి వెంకటేశ్వరరావు తమ కుటుంబసభ్యులతో కలిసి హాజరయ్యారు.

# చేగుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ, పాలకవర్గ తొలి సమావేశం




ఫిబ్రవరి 20 ( సీ కే న్యూస్ చేగుంట / చేగుంట మండల కేంద్రంలోని గల వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో
శుక్రవారం నాడు చేగుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పాలకవర్గ సాధారణ తొలి సమావేశం చైర్మన్ తాడేం వెంగల్ రావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ సెక్రటరీ ఉష
చేగుంట సర్పంచ్ సంద్రుగు స్రవంతి సతీష్, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, కుర్మ లక్ష్మి, మొహమ్మద్ ముజామిల్, స్టాలిన్ నర్సిములు, అన్నం ఆంజనేయులు, కాషాబోయిన శ్రీనివాస్, బల్ రెడ్డి,శ్రీధర్ రెడ్డి, అబ్దుల్ రఫీ, లక్ష్మణ్, రమేష్, సూపర్వైజర్ ఈశ్వర్, మార్కెట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఇల్లందు మండలం బోయి తండాలో సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు నిర్వహణ.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 20, ఇల్లందు మండలం బోయి తండాలో నేడు సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించబడినవి. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ శ్రీ జితేష్ పాటిల్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. తండా వాసులు సంప్రదాయ పద్ధతిలో హారతి ఇచ్చి, సంప్రదాయ నృత్యాలతో ఆయనకు స్వాగతం పలికారు. కలెక్టర్ చేతుల మీదుగా భోగ్ కార్యక్రమం నిర్వహించబడగా, అనంతరం అన్నదానం కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ జీవిత చరిత్రను ఆదర్శంగా తీసుకుని సమాజం అభివృద్ధి దిశగా ముందుకు సాగాలని సూచించారు. యువత చదువుకు ప్రాధాన్యత ఇవ్వాలని, ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. యువత భవిష్యత్తు అభివృద్ధి కోసం జిల్లా పరిపాలన వంతు సహకారం అందిస్తుందని పేర్కొన్నారు.
మారుమూల ప్రాంతమైన ఈ తండాలో విద్యావంతులు ఎదగడం ప్రశంసనీయమని, ఉన్నత విద్య సాధించిన వారిని చూసి ఇతరులు స్ఫూర్తి పొందాలని సూచించారు. తమ తండాకు జిల్లా కలెక్టర్ పర్యటనపై తండా వాసులు సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో డా. బస్సీ, డా. సునీంద్ర, డా. రామ్ నివాస్, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

## వేములకొండలో నూతనంగా శ్రీ అయోధ్య రామ మందిరం దగ్గర ధ్వజస్తంభం ప్రతిష్టాపన.










సికె న్యూస్ ప్రతినిధి యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం పరిధిలోని వేములకొండ గ్రామంలో శ్రీ అయోధ్య రామ మందిరం ధ్వజస్తంభన ప్రతిష్టాపన మహోత్సవం అంగరంగ వైభవంగా డప్పు చప్పులతో జైశ్రీరామ్ అంటూ నినాదంతో మారు మోగుతూ గ్రామ పెద్దలు కమిటీ సభ్యులు కలిసి ప్రతిష్టాపన నిర్వహించినారు.
ధ్వజస్తంభన విరాళాధాత శ్రీ సోలిపురం శ్రీకాంత్ రెడ్డి రిష్మిత వారు అందజేసినారు. వచ్చిన భక్తులకు అన్న ప్రసాదం దేవాలయం దగ్గర మండపం విరాళాధాత కేసిరెడ్డి వెంకటేశ్వర రెడ్డి రాధిక వారు ఏర్పాటు చేసినారు.
వీరిని గ్రామ పెద్దలు కమిటీ సభ్యులు శాలువాతో ఘనంగా సన్మానం చేసి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపినారు.
ఈ ద్వాజస్తంభన ప్రతిష్టాపనకు విరాళం అందజేసిన వారిని వారి కుటుంబ సభ్యులను కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు కలసి శాలువాతో ఘనంగా సన్మానం చేసినారు.
మీడియాతో గ్రామ పెద్దలు కమిటీ మాట్లాడుతూ చిరకాల వాంఛ చాలా ఏళ్ల తర్వాత మా ఈ కోరిక ద్వాజస్తంభన ప్రతిష్టాపన చేయాలని కోరిక నెరవేరినందుకు విరాళాధాతలకు గ్రామ పెద్దలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపినారు ఈ కార్యక్రమంలో.
జిల్లా నాయకులు కేశిరెడ్డి నీరజ వెంకటేశ్వర్ రెడ్డి, మత్స్యగిరి గుట్ట మాజీ చైర్మన్ నరేష్ రెడ్డి,పులిపలుపుల రాములు గౌడ్, ఎస్.కె రసూల్, గ్రామ సర్పంచి ఏర్పుల వెంకటేశం,
మాజీ సర్పంచ్ ఆకుల వెంకటేశం, పులిపలుపుల మల్లేశం ధర్మాచారి ఉప సర్పంచ్ సాయికుమార్ నరసింహాచారి సత్తయ్య గాజులమల్లేశం జడిగ సత్తయ్య, రవి,రాము, సాయి, కుమార్,కొయ్యగూర రామ మల్లయ్య కాడిగళ్ళ లింగయ్య ఏర్పుల యాదయ్య రామ నర్సు మరియు కమిటీ సభ్యులు గ్రామ ప్రజలు గ్రామపంచాయతీ పాలకమండలి సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజా క్షేత్రంలోనే పాలన.. కార్యకర్తలే మా బలం!

- మంత్రి పొంగులేటి ఆశయాలకు అనుగుణంగా ఏదులాపురం అభివృద్ధి
- మున్సిపల్ చైర్‌పర్సన్ అనిత కార్యాలయాన్ని ప్రారంభించిన తుంబూరు దయాకర్ రెడ్డి
- అట్టహాసంగా ప్రారంభోత్సవం.. తరలివచ్చిన శ్రేణులు



సికే న్యూస్ ప్రతినిధి ఏదులాపురం : “అధికారం అంటే గద్దె మీద కూర్చోవడం కాదు.. ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం క్షేత్రస్థాయిలో శ్రమించడం” అని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయ ఇన్‌చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి స్పష్టం చేశారు. శుక్రవారం ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని 22వ వార్డు సాయి గణేష్ నగర్ (రోడ్డు నంబర్ 8) లో నూతనంగా ఎన్నికైన మున్సిపల్ చైర్‌పర్సన్ పోకబత్తిని అనిత ఏర్పాటు చేసిన పార్టీ కార్యాలయాన్ని ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.
మంత్రి సంకల్పానికి తోడుగా..
ఈ సందర్భంగా దయాకర్ రెడ్డి మాట్లాడుతూ.. మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మార్గదర్శకత్వంలో ఏదులాపురం మున్సిపాలిటీని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. “ఈ కార్యాలయం కేవలం నాలుగు గోడల మధ్య నడిచేది కాదు.. ఇది ప్రజల కష్టాలను పంచుకునే వేదిక కావాలి. చైర్‌పర్సన్ అనిత ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా చూడాలి” అని ఆయన దిశానిర్దేశం చేశారు. కార్యకర్తలే పార్టీకి వెన్నెముక అని, వారి సమస్యలను కూడా ఈ కార్యాలయం వేదికగా పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు.
అభివృద్ధిలో రాజీ పడం..
మున్సిపల్ చైర్‌పర్సన్ అనిత మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో గెలిపించిన ప్రజలకు, తనకు అండగా నిలిచిన మంత్రి పొంగులేటికి కృతజ్ఞతలు తెలిపారు. మున్సిపాలిటీలో పెండింగ్‌లో ఉన్న డ్రైనేజీ, రోడ్లు, తాగునీటి సమస్యలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ తమ్మినేని నవీన్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, వార్డు కౌన్సిలర్లు, పార్టీ కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.


## సదరం క్యాంపును పరిశీలించిన స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి,ఫిబ్రవరి 20,కొత్తగూడెం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో నిర్వహిస్తున్న దివ్యాంగుల వైకల్యం నిర్ధారణ సదరం క్యాంపును శుక్రవారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన పరిశీలించారు. ఈ సందర్భంగా క్యాంపులో నిర్వహిస్తున్న దివ్యాంగుల వైద్య పరీక్షలు, ఆన్‌లైన్ దరఖాస్తుల నమోదు విధానాన్ని ఆమె ప్రత్యక్షంగా పరిశీలించారు. ఆసుపత్రికి వచ్చిన దివ్యాంగులు ఎదుర్కొంటున్న సమస్యలు, సేవల లభ్యత, వైకల్యం నిర్ధారణకు వినియోగిస్తున్న పరికరాల పనితీరును సమీక్షించారు.
ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం దివ్యాంగుల సంక్షేమాన్ని అత్యంత ప్రాధాన్యంగా తీసుకుంటోందని, ప్రతి దివ్యాంగుడికి అవసరమైన గుర్తింపు మరియు సర్టిఫికేషన్ అందేలా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న యూనిక్ డిసెబిలిటీ ఐడెంటిటీ ( యు డి ఐ డి) కార్డులు తెలంగాణ రాష్ట్రంతో పాటు దేశవ్యాప్తంగా గుర్తింపు పొందుతాయని తెలిపారు . ఈ కార్డుల ద్వారా దివ్యాంగులు ఆరోగ్య, విద్య, ఉపాధి, రవాణా తదితర రంగాలలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాల ప్రయోజనాలను సులభంగా పొందగలరని తెలిపారు. ప్రతి దివ్యాంగుడు సమాజంలో సమాన హక్కులు, అవకాశాలు పొందేలా ప్రభుత్వ యంత్రాంగం సమన్వయంతో సత్వర చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.
కొత్తగా యూడీఐడీ కార్డుల కోసం దరఖాస్తు చేసిన దివ్యాంగులకు ఆసుపత్రిలో వైకల్యం నిర్ధారణ కోసం సదరం స్లాట్ బుకింగ్ చేయాలని, ముందస్తుగా దరఖాస్తుదారులకు సమాచారం అందించి సమయానికి పరీక్షలు జరిగేలా చూడాలని సూచించారు. వైద్య పరీక్షల సమయంలో అవసరమైన వైద్య నిపుణులు, పరీక్షా పరికరాలు మరియు సాంకేతిక సిబ్బంది పూర్తిస్థాయిలో అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.
సదరం క్యాంపు ప్రాంతంలో దివ్యాంగులు ఇబ్బంది పడకుండా రిసెప్షన్ సెంటర్, కుర్చీలు, నీడ, తాగునీరు, మరుగుదొడ్లు, ర్యాంపులు, వీల్‌చెయిర్లు వంటి ప్రాథమిక వసతులు కల్పించాలని సూచించారు. దివ్యాంగులకు అనుకూలమైన వాతావరణం కల్పించడం ప్రభుత్వ బాధ్యతగా భావించాలని అన్నారు .
పరీక్షల అనంతరం ప్రతి దివ్యాంగుడి వైకల్యం శాతం, వ్యక్తిగత వివరాలు, వైద్య నిపుణుల సర్టిఫికేషన్ వివరాలను సమగ్రంగా యూడీఐడీ పోర్టల్‌లో నమోదు చేసి, ఎటువంటి లోపాలు లేకుండా డేటా ఎంట్రీ పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. దివ్యాంగుల సమాచారం డిజిటల్ రూపంలో భద్రపరచడం వల్ల భవిష్యత్తులో వివిధ పథకాల అమలుకు ఇది బలమైన ఆధారంగా ఉపయోగపడుతుందని తెలిపారు.
ఈ పరిశీలనలో వైద్య నిపుణులు, సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి పొంగులేటి చొరవ.. కిడ్నీ బాధితుడికి రూ. 9 లక్షల ఎల్వోసీ

- పొన్నెకల్ గ్రామ శాఖ నాయకుల విన్నపంపై స్పందించిన మంత్రి
- తుంబూరు దయాకర్ రెడ్డి సమన్వయంతో త్వరితగతిన సాయం మంజూరు



సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం/పొన్నెకల్ : నియోజకవర్గ ప్రజల కష్టాలను తన కష్టంగా భావించే తెలంగాణ
రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మరోసారి తన ఉదారతను చాటుకున్నారు. అత్యవసర వైద్య చికిత్స కోసం ఎదురుచూస్తున్న ఒక నిరుపేదకు ప్రభుత్వ ఎల్వోసీ మంజూరు చేయించి కొండంత భరోసా ఇచ్చారు.
వివరాల్లోకి వెళ్తే..
ఖమ్మం రూరల్ మండలం పొన్నెకల్ గ్రామానికి చెందిన కత్రం సిద్దు అనే వ్యక్తి రెండు కిడ్నీలు దెబ్బతిని తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్నారు. హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రిలో కిడ్నీ మార్పిడి శస్త్రచికిత్స కోసం సుమారు రూ. 9 లక్షలు ఖర్చవుతుందని వైద్యులు చెప్పడంతో ఆ నిరుపేద కుటుంబం ఆవేదనలో మునిగిపోయింది. ఈ క్రమంలో పొన్నెకల్ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ నాయకులు బాధితుడి పరిస్థితిని గమనించి అండగా నిలిచారు.
పొంగులేటి దృష్టికి తీసుకెళ్లిన దయాకర్ రెడ్డి
గ్రామ నాయకులు బాధితుడిని తీసుకుని ఖమ్మంలోని మంత్రి క్యాంప్ కార్యాలయ ఇన్-చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి ని కలిశారు. దయాకర్ రెడ్డి బాధితుడి ఆరోగ్య పరిస్థితిని, ఆర్థిక ఇబ్బందులను వెంటనే మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై మంత్రి సానుకూలంగా స్పందించి, ప్రభుత్వపరంగా ఎల్వోసీ మంజూరు చేయాలని అధికారులను ఆదేశించారు.
త్వరితగతిన 9 లక్షల ఎల్వోసీ మంజూరు
మంత్రి పొంగులేటి ప్రత్యేక చొరవతో, యుద్ధ ప్రాతిపదికన ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి రూ. 9 లక్షల ఎల్వోసీ మంజూరైంది. కష్టకాలంలో ప్రభుత్వం నుంచి ఇంత పెద్ద మొత్తంలో సాయం అందేలా చేసిన మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డికి బాధితుడు సిద్దు, అతని కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ఈ ప్రక్రియను పర్యవేక్షించిన తుంబూరు దయాకర్ రెడ్డికి, వెన్నంటి నిలిచిన పొన్నెకల్ గ్రామ నాయకులకు ధన్యవాదాలు తెలియజేశారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మధిర సోషల్ మీడియా కోఆర్డినేటర్ అనిల్ కుమార్ వేర్పుల



సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.
చింతకాని మండల కేంద్రంలోని ప్రముఖ వ్యాపారవేత్త వేముల శ్రీనివాసరావు-సుగుణ దంపతుల కుమారుడు కిషోర్ -కావ్యశ్రీ.వివాహం కొదుమూరు జ్యోతి ఫంక్షన్ హాల్ నందు నిర్వహించారు. ఈ వివాహానికి హాజరై నూతన వధూవరును ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలిపారు..
ఈ కార్యక్రమంలో.. చింతకాని మొదటి వార్డు సభ్యులు వేముల కొండలరావు, (ఆకాష్) జంగాల ప్రకాష్, తలారి లక్ష్మణ నారాయణ, వేముల సతీష్, గోంగూర ఉపేందర్,వేముల సంతోష్,గంటెల కిరణ్, గుండెపోగు నరేష్,తలారి గోపి, బబ్లు,బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు, తదితరులు, పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.

## ధర్మసాగర్ లో కీర్తిశేషురాలు పందిళ్ళ సుచేత చిత్రపటానికి పూలు సమర్పించి ఆ కుటుంబాన్ని పరామర్శించిన, బి ఆర్ఎస్ మాజీ మంత్రివర్యులు తన్నీరు హరీష్ రావు




సి కె న్యూస్ ఫిబ్రవరి 20 శుక్రవారం హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ప్రతినిధి కమలాకర్:స్థానిక ధర్మసాగర్ గ్రామంలో కీర్తిశేషులు అయినటువంటి పందిళ్ళ సుచేత కుటుంబాన్ని పరామర్శించి వారి కుమారులు పందిళ్ళ రమేష్ బాబు, పందిళ్ళ అశోక్ బాబు , మల్లన్న బాబు కుమారులందరికీ ధైర్యం చెప్పి ఆ కుటుంబానికి ప్రగాఢమైన సానుభూతి తెలియజేసినారు.

## వేములకొండలో. శ్రీ అయోధ్య రామ మందిరం దగ్గర ధ్వజస్తంభం ప్రతిష్టాపన.

సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు ఫిబ్రవరి 20.యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం పరిధిలోని వేములకొండ గ్రామంలో శ్రీ అయోధ్య రామ మందిరం ధ్వజస్తంభన ప్రతిష్టాపన మహోత్సవం అంగరంగ వైభవంగా డబ్బు చప్పులతో జైశ్రీరామ్ అంటూ నినాదంతో మారు మోగుతూ గ్రామ పెద్దలు కమిటీ సభ్యులు కలిసి ప్రతిష్టాపన నిర్వహించినారు.
ధ్వజస్తంభన విరాళాధాత శ్రీ సోలిపురం శ్రీకాంత్ రెడ్డి రష్మిత వారు అందజేసినారు. వచ్చిన భక్తులకు అన్న ప్రసాదం దేవాలయం దగ్గర మండపం విరాళాధాత కేసిరెడ్డి వెంకటేశ్వర రెడ్డి రాధిక వారు ఏర్పాటు చేసినారు.
వీరిని గ్రామ పెద్దలు కమిటీ సభ్యులు శాలువాతో ఘనంగా సన్మానం చేసి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపినారు.
ఈ ద్వాజస్తంభన ప్రతిష్టాపనకు విరాళం అందజేసిన వారిని వారి కుటుంబ సభ్యులను కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు కలసి శాలువాతో ఘనంగా సన్మానం చేసినారు.
మీడియాతో గ్రామ పెద్దలు కమిటీ మాట్లాడుతూ చిరకాల వాంఛ చాలా ఏళ్ల తర్వాత మా ఈ కోరిక ద్వాజస్తంభన ప్రతిష్టాపన చేయాలని కోరిక నెరవేరినందుకు విరాళాధాతలకు గ్రామ పెద్దలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపినారు ఈ కార్యక్రమంలో.
జిల్లా నాయకులు కేశిరెడ్డి నీరజ వెంకటేశ్వర్ రెడ్డి, పులిపలుపుల రాములు గౌడ్, ఎస్.కె రసూల్, గ్రామ సర్పంచి ఏర్పుల వెంకటేశం,
మాజీ సర్పంచ్ ఆకుల వెంకటేశం, పులిపలుపుల మల్లేశం ధర్మాచారి ఉప సర్పంచ్ సాయికుమార్ నరసింహాచారి సత్తయ్య గాజులమల్లేశం జడిగ సత్తయ్య, రవి,రాము, సాయి, కుమార్,కొయ్యగూర రామ మల్లయ్య కాడిగళ్ళ లింగయ్య ఏర్పుల యాదయ్య రామ నర్సు మరియు కమిటీ సభ్యులు గ్రామ ప్రజలు గ్రామపంచాయతీ పాలకమండలి సిబ్బంది పాల్గొన్నారు.

# పదోన్నతి ఉద్యోగులు ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి...

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- జవాబుదారితనంతో పనిచేస్తూ ప్రభుత్వ వ్యవస్థ పై నమ్మకం పెంచాలి
- ఖమ్మం రెవెన్యూ శాఖలో పదోన్నతులు పొందిన 15 మందికి నియామక ప్రతాలను అందజేసిన జిల్లా కలెక్టర్



**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం,**
విధుల పట్ల నిబద్ధతతో ఉంటూ, ప్రభుత్వ వ్యవస్థ పై నమ్మకాన్ని పెంచుతూ కొత్తగా నియమితులైన ఉద్యోగులు జవాబుదారితనంతో పనిచేస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.
శుక్రవారం కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ నందు ఖమ్మం రెవెన్యూ శాఖలో పదోన్నతులు పొందిన 15 మందికి అదనపు కలెక్టర్ పి. శ్రీనివాసరెడ్డి తో కలిసి జిల్లా కలెక్టర్ నియమాక ప్రతాలను అందజేశారు.
ముందుగా జిల్లా రెవెన్యూ శాఖలో విధులను నిర్వహిస్తున్న 15 మంది నాలుగో తరగతి, డ్రైవర్లు, రికార్డ్ అసిస్టెంట్ కేటగిరీ ఉద్యోగులకు జూనియర్ అసిస్టెంట్లుగా పదోన్నతులు లభించిన సందర్భంగా తెలంగాణ రెవెన్యూ ఎంప్లాయిస్ సర్వీసెస్ అసోసియేషన్ (ఠ=జుూూ) ఖమ్మం జిల్లా శాఖ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి కృతజ్ఞతలు తెలిపారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ కొత్త బాధ్యతలు స్వీకరిస్తున్న సిబ్బంది విషయ పరిజ్ఞానాన్ని, విధుల పట్ల అవగాహన పెంపొందించుకోవాలని, డ్రాఫ్టింగ్, కంప్యూటర్ వినియోగంపై పట్టు సాధించాలని సూచించారు. నిరంతరం నేర్చుకునే తత్వాన్ని అలవరుచుకొని, ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని, ప్రజలకు త్వరితగతిన, పారదర్శకమైన సేవలు అందించడమే లక్ష్యంగా పనిచేయాలని, నిబద్ధతతో విధులు నిర్వహించి ప్రజా సేవలో ముందుండాలని కలెక్టర్ దిశానిర్దేశం చేశారు.
ప్రభుత్వ ఉద్యోగ వ్యవస్థను బలోపేతం చేసేందుకు పోస్టింగ్ ఎక్కడ వచ్చిన మంచి పని చేస్తే గుర్తింపు వస్తుందని, ఉత్తమంగా పనిచేస్తున్న వారికి ప్రోత్సాహం ఉంటుందని అన్నారు. ఉత్తమ సేవలతో పనిచేసే శాఖకు, జిల్లాకు మంచి పేరు తేవాలని కలెక్టర్ తెలిపారు.
ప్రభుత్వ కార్యక్రమాల అమలు చేసేందుకు బాధ్యతతో పనిచేయాలని, మీపై అధికారులతో కలిసి వృత్తి పట్ల, నిజాయితీ, నిబద్ధతతో విధులు నిర్వర్తించాలని, ఉత్తమ సేవలతో అందరి అభిమానం పొందుతూ మంచి పేరు తేచ్చుకోవాలని కలెక్టర్ తెలిపారు.
ట్రెసా జిల్లా అధ్యక్షులు తుంబూరు సునీల్ రెడ్డి మాట్లాడుతూ, రెవెన్యూ ఉద్యోగుల సంక్షేమానికి జిల్లా యంత్రాంగం అందిస్తున్న సహకారం అభినందనీయమని అన్నారు.
కలెక్టర్, ఇతర ఉన్నతాధికారులు స్వయంగా అభినందించి, భవిష్యత్తుపై దిశానిర్దేశం చేయడం పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు. “కష్టానికి తగిన ప్రతిఫలం లభించినప్పుడు కలిగే ఆనందం వెలకట్టలేనిది” అన్నారు. ఒకేసారి 15 మందికి పదోన్నతులు లభించడంతో జిల్లా రెవెన్యూ శాఖలో పండుగ వాతావరణం నెలకొంది.
ఈ కార్యక్రమంలో ట్రెసా జిల్లా కార్యవర్గ సభ్యులు, వివిధ డివిజన్ల ప్రతినిధులు, కలెక్టరేట్ యూనిట్ సభ్యులు మరియు పదోన్నతి పొందిన ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## రైతుబడి అగ్రి షో కార్యక్రమంలో నాగులవంచ రైతులు.



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.**
హైదరాబాదులోని ఎన్టీఆర్ స్టేడియం లో రైతుబడి అగ్రి షో కార్యక్రమంలో నాగులవంచ రైతులు పాల్గొనడం జరిగింది.

## ఉద్యమకారుల ఆకాంక్షల నెరవేచ్చేందుకు సబ్ కమిటీ వేయడం పట్ల హర్షం



**సి కే న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు ఫిబ్రవరి 20.** ఉద్యమకారుల చిరకాల ఆకాంక్ష నెరవేర్చడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. శుక్రవారం పాత్రికేయ సమావేశంలో మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా ఎదురు చూస్తున్న ఉద్యమకారులను గుర్తించేందుకు ఈ నెలలోనే సబ్ కమిటీ ఏర్పాటుకు ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించారని వారు తెలియజేశారు. ఉద్యమకారులు ఎలాంటి ఆందోళన చెందవలసిన అవసరం లేదని భరోసా కల్పించారు. ఉద్యమకారుల పట్ల సానుకూల నిర్ణయం తీసుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, మంత్రి పొన్నం ప్రభాకర్, పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ లకు ఉద్యమకారుల తరఫున ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షుడు మారగోని శ్రీనివాస్ గౌడ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఉన్నత చదువు కోసం వెళ్లి తిరిగిరాని లోకానికి......



- గుంటూరు వద్ద రోడ్డు ప్రమాదంలో సారపాక బీటెక్ విద్యార్థి దుర్మరణం......!
- నాగ వెంకట్ రెడ్డి మరణంతో సారపాక లో అలుముకున్న విషాద ఛాయలు

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా / బూర్గంపహాడ్ ప్రతినిధి, ఫిబ్రవరి 20,** నిరుపేద కుటుంబంలో జన్మించి మొదటి నుండి ప్రభుత్వ విద్యనే అభ్యసిస్తూ 10 ఇంటర్ తో పాటు ఎంసెట్లో పదివేల ర్యాంకు సాధించి ఉన్నత చదువు కోసం గుంటూరు ఇంజనీరింగ్ కళాశాలలో విద్యను అభ్యసిస్తున్న చిట్టి నాగ వెంకట్ రెడ్డి మరణంతో సారపాకలో విషాదఛాయలు అనుముకున్నాయి. బూర్గంపాడు మండలం సారపాక కు చెందిన చిట్టి పుల్లారెడ్డి సరిత దంపతుల ప్రధమ కుమారుడైన నాగ వెంకటరెడ్డి గురువారం సాయంత్రం గుంటూరు హైవే పై జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే మృతి చెందాడు. ఆటో నడుపుతూ జీవనం కొనసాగిస్తున్న చిట్టి పుల్లారెడ్డి ప్రథమ కుమారుడు నాగ వెంకటరెడ్డి మొదటి నుండి చదువులో ప్రతిభను కనబరుస్తూ 10 ఇంటర్ ఫలితాలతో పాటు ఎంసెట్ లోను పదివేల ర్యాంకు ను సాధించి ప్రభుత్వ కోటాకింద బీటెక్ లో ఉచిత సీటును సాధించారు. కళాశాల అంతర్గత పరీక్ష ముగిసిన అనంతరం గురువారం సాయంత్రం విజయవాడకు చెందిన తన స్నేహితుడు తన ఇంటికి వెళ్దాం అన్నా అభ్యర్థన మేరకు స్నేహితుడితో కలిసి ద్విచక్ర వాహనంపై వెళుతున్న క్రమంలో గుంటూరు హైవేపై ఆగి ఉన్న బొలెరో వాహనాన్ని ఢీకొని ద్విచక్ర వాహనంపై నుండి ఇద్దరు క్రింద పడిపోగా వెనక నుండి వేగంగా వస్తున్న కంటైనర్ లారీ నాగ వెంకట్ రెడ్డి తలభాగం నుండి వెళ్లగా తీవ్ర గాయాలతో అక్కడికక్కడే మృతి చెందాడు తన స్నేహితుడు సైతం తీవ్ర గాయాలు కాగా అతని పరిస్థితి కూడా విషమంగా ఉందని వైద్యులు తెలియజేశారు. ఉన్నత చదువు కోసం రాష్ట్రం దాటి వెళ్లిన నాగ వెంకట్ రెడ్డి రోడ్డు ప్రమాదంలో తిరిగిరాని లోకానికి వెళ్లిపోవడంతో సారపాకలో విషాదఛాయలు అలుముకున్నాయి. గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రిలో నాగ వెంకట్ రెడ్డి మృతదేహానికి పంచనామా నిర్వహించిన అనంతరం శుక్రవారం తన స్వగ్రామమైన సారపాకకు తీసుకువచ్చారు. విద్యలో ముందు ఉంటూ క్రమశిక్షణ కలిగిన నాగ వెంకటరెడ్డి మృతదేహాన్ని సందర్శించిన పలువురు కన్నీళ్ళతో నివాళులు అర్పించారు. భవిష్యత్తుపై ఎన్నో ఆశలు పెట్టుకున్న నాగ వెంక రెడ్డి అకస్మాత మృతి తో అతని తల్లితండ్రులు కన్నీరు మునీరుగా తిలపించడం ప్రతి ఒక్కరిని కంటతడి పెట్టించింది

## ఐ టి సి బంధన్ సంస్థ లబ్ధిదారులకు చేయూత...




**వివిధవ్యాపారంలో అభివృద్ధి కోసం ఒంటరి మహిళా ఆదరిత కుటుంబాలకు సరుకులు పంపిణీ...**

**ముఖ్య అతిథులుగా మొండికుంట సర్పంచ్, కార్యదర్శి...**

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి,ఫిబ్రవరి 20,**
అశ్వాపురం మండలం మొండికుంట గ్రామములో ఐ టి సి బంధన్ సంస్థ ఆఫీస్ లో శుక్రవారం ఐటీసీ బంధం సంస్థ వారు మహిళా ఆధారిత కుటుంబాల కు సరుకులు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా మొండి కుంట సర్పంచ్ మద్రి సంధ్య రెడ్డి ఐ టి సి బంధన్ సంస్థ నుండి లబ్ధి పొందిన నిరుపేద ఒంటరి మహిళలు ఏ విధంగా వ్యాపారంలో అభివృద్ధి చెందాలో ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఐటీసీ బంధన్ సంస్థకు ముందుగా కృతజ్ఞత తెలియజేశారు మాకు వెన్నంటే ఉంటూ మాకు జీవన ఉపాధి కొరకు వారి సంస్థ నుండి ఎలాంటి ప్రతిఫలం ఆశించకుండా మా కుటుంబానికి చేదుడు వాదుడుగా ఉంటూ వ్యాపారం కి వారి సొంత డబ్బులతో మాకు వ్యాపారం ఎలా చేయాలి అని నేర్పించి ఎవరికి ఏ వ్యాపారం కావాలో అడిగి తెలుసుకుని మాకు నచ్చిన వ్యాపారాన్ని వారి సంస్థ నుండి మాకు ఇప్పించడం జరిగింది అదేవిధంగా ప్రతి వారం మా ఇంటి వద్దకు వచ్చి వ్యాపారం మేలుకోవలు మాకు తెలియజేశారు మాకు వచ్చిన లాభాన్ని దాచుకోవడానికి మా యొక్క గ్రామాలలో ఉన్న పోస్టల్ డిపార్ట్మెంట్లో ఎకౌంటు ఓపెన్ చేపించి మా పేరు మీద డబ్బులు వేసే విధంగా పోస్టల్ డిపార్ట్మెంట్ వారితో మాట్లాడి మాకు ఎకౌంటు బుక్కులు ఇప్పించారు మాకు ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించారు మేము మా పిల్లలను చదివించక పోవడం కొరకు మా యొక్క వ్యాపారం ఎంతో తోడుగా ఉన్నది అదేవిధంగా మా తల్లిదండ్రులు అన్నదమ్ములు ప్రాణ స్నేహితుల కంటే మిన్నగా ఐటిసి బంధన సంస్థ వారికి జీవితాంతం మేము రుణపడి ఉంటామని ఆ సంస్థకు కృతజ్ఞతలు తెలియజేశారు అదేవిధంగా ముఖ్య అతిధిగా పాల్గొన్న సర్పంచ్, మాజీ సర్పంచ్, కార్యదర్శి పాల్గొన్నారు. ఐటిసి బంధన్ సంస్థ వారు మహిళా ఆధారిత కుటుంబాలకు సరుకులు పంపిణీ కార్యక్రమంలో భాగంగా ఫ్యాన్సీ కిరాణా హోటల్ బట్టల వ్యాపారం , కూరగాయలు బండ్లు పండ్ల వ్యాపారం కుట్టు మిషన్ వంటి సరుకులు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా మహిళా లబ్ధిదారులు మాట్లాడుతూ ఐటిసి బంధన్ సంస్థ వారు ఇంతటి మంచి కార్యక్రమాన్ని 2015 నుండి అశ్వాపురం మండలంలోని చుట్టూ ప్రక్కన గ్రామాలలో సుమారు 200 మంది నిరుపేద ఒంటరి, వితంతు మహిళలకు ధైర్యం కల్పిస్తూ వారి జీవన ఉపాధికి ఆర్థికంగా సహాయం చేస్తున్న ఆ యొక్క సంస్థవారు ప్రతి వారం లబ్ధిదారుల వద్దకు వెళ్లి వారు చేస్తున్న వృత్తి, కుట్టు మిషన్లు కిరాణా షాపు, కూరగాయలు, ఫ్యాన్సీ ,వివిధ రకాల షాపులను వారే స్వతహాగా వారి కాళ్లపై వారు నిలబడే విధంగా ఒక్కొక్క లబ్ధిదారులకు 12,500 చొప్పున రుణ సౌకర్యం కల్పించారు ఈ సంస్థ అంచలంచెలుగా మరి ఎంతో ముందుకు నడవాలని నిరుపేద ఒంటరి వితంతు మహిళలకు మరెన్నో కార్యక్రమాలకు సహాయ సహకారాలు అందించాలని ఆ సంస్థను కోరినారు అదే విధంగా బంధన్ సంస్థను అభినందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సంధ్యారెడ్డి, మాజీ సర్పంచ్ మద్రి మల్లారెడ్డి, కార్యదర్శి ప్రవీణ్ కుమార్ , ఐటిసి ఆఫీసర్ గీత ప్రవళిక బంధం ఏసి ఉత్తమ్ మర్జిట్, మేనేజర్ వెంకటేశ్వర్లు నాగేంద్రబాబు, బంధన్ సంస్థ నిర్వాహకులు , తదితరులు పాల్గొన్నారు

## జిల్లా మహిళా సమాఖ్య సమావేశం

- ముఖ్య అతిథి గా పాల్గొన్న డి అర్ డీ ఏ , పిడి.విద్యాచందన.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ చుంచుపల్లి ప్రతినిధి,ఫిబ్రవరి 20,** భద్రాద్రి జిల్లా మహిళా సమాఖ్య సమావేశం చుంచుపల్లి మండల సమాఖ్య కార్యాలయం నందు నిర్వహించబడింది. ఈ సమావేశానికి జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి యం. విద్యాచందన ముఖ్య అతిధి గా హాజరై జిల్లా సమాఖ్య సభ్యులకు సర్ఫ్ ద్వారా చేపడుతున్న అన్ని కార్యక్రమాలపై దిశానిర్దేశం చేయటం జరిగింది. ముఖ్యంగా ప్రాజెక్ట్ ద్వారా సంఘ సభ్యులకు ఇచ్చిన సి. ఐ. ఎఫ్, స్త్రీనిధి, బ్యాంకు లింకేజీ డబ్బును 100% రిపేమెంట్ చేయించాలని ఆదేశించారు. పి ఎం కె ఎస్ వై ద్వారా చేపడుతున్న అన్ని కార్యక్రమాలను గ్రౌండింగ్ పూర్తచేయాలని తెలిపారు. మహిళా సంఘాల ద్వారా చేపడుతున్న యూనిఫామ్ లు స్కూల్ విద్యార్థులకే కాకుండా ప్రభుత్వం ఈసారినుండి ఆర్టీసీ డ్రైవర్స్, మెడికల్ అండ్ హెల్త్, ఫైర్ డిపార్మెంట్ కు సంబందించిన యూనిఫామ్ లు కూడా మహిళా సంఘాలకే ఇస్తుందని, యూనిఫామ్ లు కొలతల ప్రకారం మంచిగా కుట్టాలని తెలిపారు. మహిళా సంఘాల ద్వారా నడుస్తున్న ధాన్యం కొనుగోలు సెంటర్స్ మంచిగా నడపాలని, వచ్చే సీజన్ కి ఇంకా ఎక్కువ సెంటర్లు పెట్టటానికి ముందుకు రావాలి అని చెప్పారు. జిల్లాలో మంజూరైన గ్రామ సంఘ భవనాల నిర్మాణం త్వరగా పూర్తయ్యేలా చూడాలని తెలిపారు. జిల్లాలో 10 వ తరగతి విద్యార్థులందరు బాగా చదివి 100% పాస్ అయ్యేలా ప్రతీ గ్రామం లోను వివో ఏ గ్రామ సంఘ పాలక వర్గ సభ్యులు బాధ్యత తీసుకోవాలి అని ఆదేశించారు. గ్రామాల్లో 10 వ తరగతి, ఇంటర్, ఐ. టి. ఐ, పూర్తి చేసిన 30 సంవత్సరాల లోపు వయసున్న యువతీ యువకుల వివరాలు డి ఆర్ డి ఎ కు అందించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమం లో అడిషనల్ డి.ఆర్.డి. ఓ. నీలేశ్ , జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు శ్రీమతి సోయం సుజాత,అన్ని మండల సమాఖ్యల అధ్యక్షులు, డీపీఎం ఎన్పీఎఫ్ , ఆర్ ఎం , ఎస్ ఎన్ , ఎపిఎం లు, అన్ని మండలాల అకౌంటెంట్ లు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యను మర్యాదపూర్వకంగా కలిసిన వలిగొండ నాయకులు.



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు ఫిబ్రవరి20.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల నాయకులు వలిగొండ మండలం కురుమ సంఘం అధ్యక్షులు కునపురి శంకర్, నాతాలగూడెం మాజీ సర్పంచ్ ఉలిపే మల్లేశం వీరు ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యను మర్యాదపూర్వకంగా ఎమ్మెల్యే నివాసంలో కలుసుకొని శాలువాతో సన్మానం చేసినారు.

## మాపంట పొలాలకు మల్లన్న సాగర్ నీటినీ కాలువ ద్వారా అందించాలని, రోడ్డుపై రైతులు ధర్నా



**ఫిబ్రవరి 20 (సీ కే న్యూస్) చేగుంట:** చేగుంట మండలం పోలిమామిడి కిష్టాపూర్ గ్రామం వద్ద నిజాంపేట్ మండల్, కల్వకుంట వెంకటాపూర్ గ్రామ రైతులు తమ పంట పొలాలకు మల్లన్న సాగర్ కాలువ నుండి తమ గ్రామానికి కాల్వ ద్వారా నీరు ఇవ్వాలని , మందు డబ్బాలతో రామాయంపేట టూ దౌల్తాబాద్ వెల్లే రహదారి పైన రాస్తారో నిర్వహించారు, విషయం తెలుసుకున్న చేగుంట ఎస్సై చైతన్యకుమార్ రెడ్డి, తాసిల్దార్ శివప్రసాద్, ఇరిగేషన్ ఏ ఈ,మమత సంఘటన స్థలానికి చేరుకొని రైతులతో మాట్లాడి త్వరలోనే మీకు న్యాయం చేస్తామని తెలపడంతో రైతులు రాస్తారోకో విరమించారు.